# DISTRICT COMMON EXAMINATION BOARD

## సంగ్రహణాత్మక మూల్యాంకనం - 1. అక్టోబర్. 2015

## ప్రథమ భాష - తెలుగు - పేపర్. 2.

తరగతి 10 వ.  మార్కులు. 40  సమయం. 2.45 ని॥.

I. అవగాహన - ప్రతిస్పందన.

అ. పరిచిత గద్యం.

ఈ క్రింది గద్యభాగాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

సరయూ నదీతీరంలో 'కోసల' అనే సుప్రసిద్ధ దేశముంది. అందులోనిదే 'అయోధ్య' అనే మహానగరం. అయోధ్య అంటే యోధులకు జయించడానికి శక్యం కానిది. మనువు దీన్ని నిర్మించాడు. కోసల దేశాన్ని దశరథమహారాజు పరిపాలిస్తున్నాడు. అతడు సూర్యవంశం వాడు. మహావీరుడు. దేవతల పక్షాన రాక్షసులతో ఎన్నోమార్లు యుద్ధం చేసిన వాడు. ధర్మపరాయణుడు. ప్రజలను కన్నబిడ్డల వలె చూసుకునేవాడు. వశిష్ఠ, వామదేవులు అతని ప్రధాన పురోహితులు. సుమంత్రుడు మొదలుగాగల ఎనిమిది మంది మంత్రులు. ఇతని పాలనలో కోసల దేశం భోగభాగ్యాలతో విలసిల్లింది.

(5x1=5)

ప్రశ్నలు.

1. కోసల దేశంలో ఏ నది ప్రవహిస్తుంది?
2. అయోధ్య అంటే ఏమిటి?
3. కోసల దేశాన్ని ఏ రాజు పరిపాలిస్తున్నాడు?
4. దశరథుడు ప్రజలను ఏ విధంగా చూసేవాడు?
5. కోసల దేశం ఏ విధంగా విలసిల్లేది?

ఆ. అపరిచిత గద్యం.

ఈ క్రింది గద్యాన్ని చదివి ఐదు ప్రశ్నలను తయారు చేయండి.

జనపదం అంటే పల్లెటూరు. జనపదాలలో ఉండేవారు జానపదులు. జానపదులు పాడే పాటలు లేదా గేయాలను జానపద గేయాలంటారు. వీటిని ఆంగ్లంలో 'ఫోక్‌సాంగ్స్' అంటారు. ఉత్తర భారత దేశంలో జానపద గేయాలను లోక్ గీత్ లేదా లోక సాహిత్యం అంటారు. జానపద సాహిత్యం సమిష్టి సంపద. శిష్ట సాహిత్యం లాగా గాక జానపద సాహిత్యం వ్యుత్పత్తి చేతులలో పెరిగినది. ఇది దాని మొదటి లక్షణం. గేయరచనాకాలం స్పష్టంగా ఉండకపోవడం మరో లక్షణం.

(5×1=5)

ప్రశ్నలు.

6. ____________

7. ____________

8. ____________

9. ____________

10 ____________

ఇ, ఈ క్రింది పద్యానికి ప్రతిపదార్థం రాయండి. (5×1=5)

మా. కారే రాజులు? రాజ్యముల్ గలుగవే? గర్వోన్నతిం బొందరే?
వారేరీ సిరి మూటగట్టుకొని పోవం జాలిరే? భూమిపై
పేరైనం గలదే? శిబి ప్రముఖులుం బ్రీతిన్ యశఃకాములై
యీరే కోర్కులు? వారలన్ మఱచిరే యిక్కాలమున్ భార్గవా!

ఈ. ఈ క్రింది పద్యాన్ని చదివి, ఐదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి

11. ఆచార్యున కెదిరింపకు
ప్రోచిన దొర నింద సేయ బోకుము కార్యా
లోచనము లొంటి చేయకు
మాచారము విడువ బోకుమయ్య కుమారా!

ప్రశ్నలు. (5 X 1 = 5)

12. ఎవరిని నింద చేయకూడదు?

13. వేటిని ఒంటరిగా చేయకూడదు?

14. ఎవరిని నిందింపరాదు?

15. విడిచిపెట్టకూడనిది ఏది?

16. ఈ పద్యానికి శీర్షికను సూచించండి?

II. వ్యక్తీకరణ - సృజనాత్మకత. (10 మార్కులు)

ఈ కింది ప్రశ్నలకు రెండింటికి సమాధానాలు రాయండి. (2X5=10)

17. మీ పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను తెలియచేస్తూ మిత్రునికి లేఖ రాయండి.

18. రాష్ట్ర ప్రజలను స్వచ్ఛ భారత్ కు సన్నద్ధం కండి అని తెలుపుతూ ఒక కరపత్రం రాయండి.

19. మీ గ్రామ సౌందర్యాన్ని వర్ణిస్తూ పది వాక్యాల వచన కవిత రాయండి.

III. భాషాంశాలు. వ్యాకరణాంశాలు. (10 మార్కులు)

అ, 20. కాకతీయుల కంచు గంట – పదానికి విగ్రహ వాక్యం రాసి సమాసం పేరు రాయండి. 1

21. నాలుగు అయిన వైపులు – విగ్రహ వాక్యాన్ని సమాసంగా రాసి, సమాసం పేరు రాయండి. 1

ఆ, 22 నాట కౌచిత్యం – పదాన్ని విడదీసి సంధి పేరు రాయండి. 1

23. వదాన్య + ఉత్తముడు – పదాలను కలిపి సంధి పేరు, లక్షణం రాయండి. 1

ఇ, ఈ క్రింది పద్యపాదానికి గురు, లఘువులను గుర్తించి, గణవిభజన చేసి, పద్యాన్ని గుర్తించండి. 2

24. నీ యెదలోన పెంచితివి నిండుగ కోటి తెలుంగు కుర్రలన్.

ఈ, ఈ క్రింది పద్యపాదంలోని అలంకారం గుర్తించండి. 1.

25. రంగదరాతి భంగ, ఖగరాజ తురంగ; విపత్పరంపరో
త్తుంగ తమః పతంగ; పరితోషిత రంగ; దయాంతరంగ;

ఉ, ఈ క్రింది అలంకారానికి లక్షణం రాయండి. 1

26. రూపకాలంకారము.

ఋ) ఈ క్రింది వాక్యాలను సామాన్య వాక్యాలుగా కలిపి రాయండి. ।

27. ఇంట్లో మాట్లాడే భాష, బడిలో చదివే భాష వేరువేరు.

ఎ) ఈ క్రింది వాక్యాలను కలిపి సంశ్లిష్ట వాక్యంగా రాయండి

28. రవి బాగా చదివాడు. రవి పరీక్ష రాశాడు.